జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
మంగళవారం 01-4-2025 పేజీలు : 8

# ముప్పిరి తోట సాయి కుమార్ హంతకులను కఠినంగా శిక్షించాలి

ప్రభుత్వం కేసు విచారణ కోసం

ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ను ఏర్పాటు చేయాలి

మృతుని కుటుంబానికి

కోటి రూపాయల ఎక్స్ గ్రేషియో చెల్లించాలి

పౌరహక్కుల సంఘం,

పజా సంఘాల డిమాండ్

2 లో..



# ఘనంగా రంజాన్

- భారీ ఏర్పాట్లు చేసిన ఈద్గా కమిటీ
- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు

జమ్మికుంట, మార్చి 31 (ప్రజాజ్యోతి ): ఆత్మపరిశుద్ధి, పాపప్రక్షాళనం, దానధర్మాచరణము, విశ్వ మానవతా ప్రబోధము, స్నేహ సౌభాతృత్వం, శాంతి సామరస్యాలకు ప్రతీకగా జమ్మికుంట మరియు బిజిగీర్ షరీఫ్ గ్రామంలో దాదాపు వేలాది పైగా ముస్లింలు సోమ వారం నాడు ఆనందోత్సాహల మధ్య ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ నెలసరి రోజాలను కఠిన నియామాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించిన ముస్లింలు ఆదివారం నాటి రాత్రి షవ్వాల్ నెల చంద్ర దర్శనంతో రోజాలను (ఉపవాసాలను) విరమించి రంజాన్ పండుగను సాంప్రదాయ బద్దంగా జరుపుకున్నారు

5 లో..





కరీంనగర్ నగర ప్రజలకు త్రాగునీటి

# సమస్యను తీర్చండి

ఎమ్మెల్యే గంగుల

4 లో..

# ఆఫ్‌లైన్‌లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించిన డిప్యూటీ సీఎం

రాజీవ్ యువ వికాసం పై జిల్లా కలెక్టర్లతో

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డిప్యూటీ సీఎం



2 లో..

# ముప్పిరి తోట సాయి కుమార్ హంతకులను కఠినంగా శిక్షించాలి

**ప్రభుత్వం కేసు విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ను ఏర్పాటు చేయాలి**

**మృతుని కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియో చెల్లించాలి.**

**పౌరహక్కుల సంఘం మరియు ప్రజా సంఘాల డిమాండ్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి 31:**
పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరి తోట లో మార్చి, 27- 2025 న ప్రేమ పేరుతో హత్య కాబడ్డ పూరేళ్ళ సాయి కుమార్ కుటుంబ సభ్యులను పౌరహక్కుల సంఘం, విప్లవ రచయితల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు కలిసి వివరాలు సేకరించారు. హత్య జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి లోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, దళిత లిబారేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య లు మాట్లాడుతూ ముప్పిరి తోట గౌడ కులం కు చెందిన పూరెళ్ల పరుశరాములు-జ్యోత్స్నల కొడుకు సాయి కుమార్ పదవ తరగతి పూర్తి చేసి డ్రైవర్ గా పనిచేస్తున్నాడని,అదే గ్రామం ముదిరాజ్ కులానికి చెందిన ముత్యం సమత - సదయ్యల కూతురు గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారని అన్నారు. ఈ ప్రేమ వ్యవహారం ఇరువురు కుటుంబాల సభ్యులకు, గ్రామస్తులకు ముందే తెలుసునని అన్నారు. అమ్మాయి చదువు పూర్తయిన తర్వాత పెళ్లిచేసుకుందాం అని అనుకుంటున్న క్రమంలో ఈ ప్రేమ వ్యవహారం, పెళ్లి ఇష్టం లేని అమ్మాయి తల్లిదండ్రులు ముత్యం సదయ్య, సమత, రంగపూర్ గ్రామానికి చెందిన అమ్మాయి మేన మామ సిద్ద సారయ్య లు మరియు అదే గ్రామానికి చెందిన చీకటి మల్లయ్య అతని కొడుకు చీకటి హరీష్ ల ప్రోధ్భలంతో స్నేహితులతో కలిసి తన పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సాయి కుమార్ ను అతి విచక్షణ రహితంగా గొడ్డలితో నరికి చంపారని ఆరోపించారు. గతంలో రెండు సార్లు సాయి కుమార్ పై దాడి జరిగిన పోలీసులు స్పందించలేదని, హరీష్ కు తన కూతరును ఇచ్చి పెళ్లి జరిపించాలని కుట్రతో సాయి కుమార్ ను చంపారని ఇది ముమ్మాటికీ పరువు హత్య కాదని వారు అన్నారు.ప్రేమ పేరుతో జరిగిన ఈ హత్యను పౌరహక్కుల సంఘం, విప్లవ రచయితల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, దళిత లిబరేషన్ ఫ్రంట్ లుగా ప్రజా సంఘాలుగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నా అమ్మాయి తల్లిదండ్రులు ముత్యం సదయ్య - సమతా, మేనమామ సిద్ద సారయ్య, చీకటి మల్లయ్య, హరీష్ లలో ముగ్గురిని మాత్రమే అరెస్ట్ చేసారని కీలక వ్యక్తులు చీకటి మల్లయ్య, హరీష్ లను ఇంత వరకు అరెస్ట్ చేయలేదని వారు ఆరోపించారు.సమాజం లో ప్రేమ పేరుతో, కులం పేరుతో, మతం పేరుతో జరిగే పరువు హత్యలు, దాడుల నివారణకు ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో, యువతలో, ముఖ్యంగా విద్యార్థులలో మార్పు తీసుకురావడం కోసం గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు ప్రజలు ఉన్నతాధికారులు పోలీసులు, ప్రజాసంఘాలతో ఒక కమిటీ ఏర్పాటు చేసి ఈ సమస్యలపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.
అధికార,ప్రతి పక్ష పార్టీలు ఈ ఘటనలకు భాధ్యత వహించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముప్పిరి తోట ఘటనపై సమగ్ర విచారణ జరిపించి హంతకులను కఠినంగా శిక్షించాలని, మిగితా ఇద్దరినీ వెంటనే అరెస్ట్ చేయాలనీ, కేసు విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేయాలనీ, సాయి కుమార్ కుటుంబానికి ఒక కోటి రూపాయలు ఎక్సగ్రెషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్, విప్లవ రచయితల సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, పౌరహక్కుల సంఘం నాయకులు బొంకురి లక్ష్మణ్, ఎన్. సత్యనారాయణ, పుట్ట రాజన్న, రెడ్డిరాజుల సంపత్ లు పాల్గొన్నారు.

# ఆఫ్‌లైన్‌లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించిన డిప్యూటీ సీఎం**

**రాజీవ్ యువ వికాసం పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డిప్యూటీ సీఎం**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మార్చి 31:**
ఆఫ్ లైన్ లో కూడా రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాల కలెక్టర్లతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ శాంతి కుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం క్రింద సర్వర్ పని చేయని పక్షంలో ఆఫ్ లైన్ దరఖాస్తులు స్వీకరించి ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయంలో ఆన్ లైన్ దరఖాస్తు నమోదు చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ పథకం మానిటరింగ్ కోసం ప్రత్యేకంగా ఒక ఐఏఎస్ అధికారి ప్రత్యేకంగా నియమించాలని డిప్యూటీ సీఎం సీఎస్ కు సూచించారు. ఎస్సి, ఎస్టీ ,బీసి, మైనార్టీ దరఖాస్తులు పరిశీలించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2018 లో ఎస్సి, ఎస్టి కార్పోరేషన్ క్రింద దరఖాస్తు చేసుకున్న కొందరికి యూనిట్ మంజూరైనప్పటికి సబ్సిడి విడుదల కాలేదని తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకొని సబ్సిడీ మంజూరు కాని దరఖాస్తులను తిరస్కరించి వారు నేడు మరో సారి దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం కల్పించామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పాత దరఖాస్తుల స్వీకరణకు చేపట్టిన చర్యలను డిప్యూటీ సీఎం కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసి అభివృద్ధి రంగా రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ రవి కుమార్ బవినోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రైతులతోనే సహకార సంఘం అభివృద్ధి

**- సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు**



**కోనరావుపేట, మార్చి 31:**
రైతుల సహకారంతోనే సంఘం నిరంతరం అభివృద్ధి చెందుతుందని కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు అన్నారు. సోమవారం కొలనూర్ గ్రామంలోని పీఎస్సీఎస్ అధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశంను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం రైతులకు రాయితీ లోన్లను అందించడం జరుగుతుందన్నారు. రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అనంతరం నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య, వైస్చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, పలువరు డైరెక్టర్లను చైర్మన్ రామ్మోహన్‌రావు, వైస్చైర్మన్ కాశవేణి మహేష్‌యాదవ్ శాలువలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఇక్కడ సీఈవో రాజేశం, సింగిల్ విండో డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



# సింగరేణి అధికారికి పదవీ విరమణ వీడ్కోలు



**గోదావరిఖని , మార్చి 31 (ప్రజా జ్యోతి)**
సింగరేణిలో పదవి విరమణ పొందుతున్న అధికారికి తోటి అధికారులు, కార్మికులు వీడ్కోలు పలికారు.ఆర్జీవన్ జియం కార్యాలయం పర్సనల్ డిపార్ట్ లో విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న సీనియర్ పిఒ బంగారు సారంగపాణి కి సోమవారం జిఎం కార్యాల యంలో జరిగిన కార్యక్రమానికి జియ డి.లలిత్ కుమార్ హాజరై పూల మాల వేసి శాలువాలతో సన్మానించారు.జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సారంగపాణి క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారన్నారు.ఆయన శేష జీవితం సుఖ శాంతులు,అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్,ఏరియా ఇంజనీర్ డి.వి.రావు, సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి క్రాంతి,ఎఐటియుసి ప్రతినిది రాజు,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పిఒ హనుమంత రావు,శ్రవణ్,ఇతర అధికారులు కుమార స్వామి,ధన లక్ష్మి బాయి,సాయి ప్రసాద్,వీరా రెడ్డి పాల్గొన్నారు.

## అగ్ని వీర్‌కు ఎంపికైన రాజేష్, అభినవ్‌లకు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం



**సుల్తానాబాద్ మార్చి 31(ప్రజా జ్యోతి)**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల మైదానం లో సోమవారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్నివీర్ ఆర్మీకి ఎంపికైన సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆరేపల్లి కి చెందిన కౌదగాని రాకేష్ , సుల్తానా బాద్ మండలం గట్టే పల్లి కి చెందిన శీలం అభినవ్ లకు శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, విశ్వబ్రాహ్మ ణుల సంఘం నాయకుడు కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న), చొప్పరి సుమన్ తో పాటు వాకర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**ముత్తారం మార్చి, 31 (ప్రజాజ్యోతి)**



రంజాన్ సందర్భంగా సోమవారం మండలంలోని ముస్లిం సోదరీ లు ఈద్గాల వద్ద వేరు వేరుగా నిర్వహి ంచిన వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ పార్టీ నాయకులతో మరియు కార్యకర్తలతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడారు మండల ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ పురస్కరించుకొని ముస్లింలు కఠినమైన నెల రోజుల దీక్ష అనంతరం ఈ రంజాన్ పండుగను జరుపుకోవడం ఉంటుంద న్నారు ఈ పండుగ పవిత్రత, త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక అని తెలిపారు. మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అన్ని మతాల ప్రజలు స్నేహభావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, చాంద్ పా ష, వాజిద్ పాషా, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు..

## రాధాస్వామి సత్సంగ్ ఆధ్వర్యంలో సంత్ సమ్మేళనం

**జమ్మికుంట, మార్చి 31 (ప్రజాజ్యోతి) :**



రాధాస్వామి సత్సంగం, జమ్మికుంట శాఖ 30వ సంత్ సమ్మేళన కార్యక్రమము సోమవారం రోజున రాధాస్వామి సత్సంగ మందిరములోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచా ర్యులు రామకృష్ణ, సత్యనారాయణ,మోహన్ సింగ్ మాట్లాడు తూ శ్రీశ్రీశ్రీ మహారాజ్ జయంతి సందర్భంగా జమ్మికుంట లోని రాధాస్వామి సత్సంగ మందిరంలో సంత్ సమ్మేళనము ఏర్పాటు చేయడం జరిగిందనీ.. ప్రతి ఒక్కరు నిత్యం రాధాస్వామి, నామ స్మరణ చేయాలని సూచించారు. అందరూ సన్మార్గంలో నడిచి ఇతరులకు ఆదర్శంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమములో రాధాస్వామి సత్సంగ కమిటి సభ్యులు రావకంటి సురేందర్, కరంకొండ ఆంజనేయులు, రాజవీరు రాధాక్రిష్ణ, సరోజన, శ్రీదేవి. సారంగపాణి తోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించాలి

**నిరుపేద యువతి - యువకుడి పెళ్లికి సమతా ఫౌండేషన్ చేయూత**

**50 మంది కి పెళ్లి భోజనాలు ఏర్పాట్లు**

**నూతన దంపతులు ఆదర్శవంతమైన జీవితం గడపాలి**

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమత ఫౌండేషన్ చైర్మన్ మార్వల్ దుర్గం నగేష్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రతినిధి), మార్చి 31:**
కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్నప్పుడే మనుషుల మధ్య సమానత్వం ఏర్పడుతుందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్వల్ దుర్గం నగేష్ అన్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన నిరుపేద యువకుడు మహేష్(బీసీ) గోదావరిఖని గాంధీనగర్ కు చెందిన నిరుపేద యువతి రత్నకుమారి(ఎస్సీ) ని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నారు. వారి వివాహానికి సమతా ఫౌండేషన్ చేయూతని అందించింది. వివాహ వేడుకలకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్వల్ దుర్గం నగేష్ ఐదు వేల రూపాయల ఖర్చుతో 50 మందికి పెళ్ళి భోజనాలు ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన వారి వివాహ రిసెప్షన్ వేడుకలకు దుర్గం నగేష్ తమ ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరై నూతన దంపతులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో అష్టైశ్వ ర్యాలతో పిల్లాపాపలతో, సుఖ సంతోషాలతో పదికాలాలపాటు చల్లగా వర్ధిల్లుతూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆశీర్వదించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు తమ వంతు సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. నేడు పెళ్లి చేసుకునే యువతి యువకుడు నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో పెళ్లి భోజనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. భవిష్యత్తులో వారికి అండగా నిలబెడుతూ ప్రభుత్వం ద్వారా ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తామని అన్నారు. ప్రస్తుత సమాజంలో పెళ్లి అనేది ఆడంబరా లతో కూడుకున్న పరిస్థితి ఏర్పడిందని, ఇలాంటి తరుణంలో నిరుపేద కుటుంబాలు తమ బిడ్డలకు పెళ్లి చేయాలంటే చాలా కష్టంతో కూడుకున్నదన్నారు. మరి రోజు పనికి వెళ్తే గాని గడవని కుటుంబాలు బిడ్డలకు పెళ్లి ఎలా చేయగలుగుతారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసరాలు తీర్చుకునేసరికె జీవితం సరిపోతుంది కాబట్టి మానవతావాదులు వారికి చేయూతగా మనలాంటి స్వచ్ఛంద సంస్థలు అండగా నిలబడాలన్నారు. ఎంతోమంది ధనవంతులు గొప్ప గొప్ప వాళ్ళు వారు ఎంతో బిజీగా ఉండి ఇలాంటి కార్యక్రమాల్లో పాలుపంచుకోలేకపోవచ్చు కానీ కూడా ఎంతో కొంత స్వచ్ఛంద సంస్థలకు తమ వంతు సహాయంగా అందిస్తే మరింత ఆసరాగా ఇలాంటి నిరుపేదలకు అండగా నిలిచే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులు లక్ష్మీనారాయణ, నంబయ్య, సమతా ఫౌండేషన్ సభ్యులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, చందనగిరి శివ ప్రసాద్, ఆత్రం హరీష్, గూడూరు లవన్ కుమార్, ఇందిరమ్మ కాలనీ మహిళలు, వధూవరుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్యం అందించడమే మా లక్ష్యం

**నర్స్ లు అంకిత భావంతో పనిచేయడం అభినందనీయం**

**సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం**



**గోదావరిఖని , మార్చి 31 (ప్రజా జ్యోతి)**
సింగరేణి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వాయిద్యం అందించడమే తమ లక్ష్యమని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ బలరాం అన్నారు. కొత్తగూడెంలో సింగరేణి ప్రధాన హాస్పిటల్ లో నూతనంగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల భవనాన్ని సోమవారం ఆయన సిఎంఓ పి.సుజాత హాజరై,డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు,డైరెక్టర్ (పిఅండ్ పి) అండ్ పా కే.వెంకటేశ్వర్లు,డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి మెయిన్ హాస్పిటల్ లో నూతనంగా రూ.3.46 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల బిల్డింగ్ ను ప్రారంభించుకోవటం చాలా సంతోషకరం అని తెలిపారు.వైద్య రంగం లో నర్సుల పాత్ర చాలా గొప్ప అని, పేషెంట్ హాస్పిటల్ లో అడ్మిట్ అయిన దగ్గర నుండి డిశ్చార్జ్ అయ్యే వరకు ఎంతో అంకిత భావంతో సేవ చేస్తారన్నారు. సింగరేణి నర్సింగ్ కళాశాలలో విజయవంతంగా 1960 నుండి నిర్వహింకూకుంటున్నామన్నారు.నర్సింగ్ కళాశాల లో విద్య పూర్తి చేసుకున్న నర్సింగ్ విద్యార్థులు మొత్తం 825 మందిలో 500 మంది సింగరేణిలో,200 మంది విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రులలో, 153 మంది విదేశాలలో,ప్రైవేటు ఆసుపత్రులలో ఉద్యోగం పొందారని, 54 మంది ప్రస్తుతం కళాశాలలో చదువుతున్నారని, 21 మంది పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.ప్రస్తుతం ఉన్న జిఎన్ఎం నర్సింగ్ కోర్సు తో పాటు బిఎస్సి నర్సింగ్ కోర్సు ను కూడా ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తామని,సింగరేణి ఉద్యోగుల పిల్లలతో పాటు ఇతర ఏరియాల పిల్లలకు కూడా నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించటమే తమ లక్ష్యమన్నారు.కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు సింగరేణి ప్రధాన ఆసుపత్రితో సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునికరించుకున్నామని,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులవలే సింగరేణి సంస్థలో పనిచేసే డాక్టర్లు,నర్సులు, ఉద్యోగులు మరింత దృఢ నిశ్చయంతో తో పని చేయాలని సూచించారు.త్వరలో మెయిన్ హాస్పిటల్ లో సిటి,ఎంఆర్ఐ స్కాన్ ను ప్రారంభింకానున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి,ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి డైరెక్టర్ (పిఅండ్ పి) పా కే.వెంకటేశ్వర్లు, సిఎంఓ పి.సుజాత, జిఎం(పర్సనల్) వెల్ఫేర్,ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం(సెంట్ర ల్ వర్క్ షాప్) ఎన్.దామోదర రావు,జిఎం(సేఫ్టీ) సిహెచ్. శ్రీనివాస్,జిఎం (సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మీనారాయణ, ఏసిఎంఓ ఎం.ఉష,ఏజిఎం (ఈ%డ%ఎం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్,డిప్యూ.సిఎంఓ జి.సునీల,డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్,డాక్టర్ మాలతి,నర్సింగ్ సూపరింటెండ్ మేట్రన్ మిస్ శాలి పాల్గొన్నారు.

## కరీంనగర్ నగర ప్రజలకు త్రాగునీటి

# సమస్యను తీర్చండి : ఎమ్మెల్యే గంగుల

**- గత పదేళ్ల కాలంలో కరీంనగర్లో ఎలాంటి త్రాగునీటికి ఇబ్బందులు పడలేదు**

**- వచ్చే వారం రోజుల్లో గా ఎల్ఎండిలో నీరు నింపకపోతే**

**ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమాయత్తం చేసి ధర్నా నిర్వహిస్తాము.**



**కరీంనగర్ బ్యూరో, మార్చి 31, (ప్రజాజ్యోతి)** రాబోవు మూడు నెలల్లో కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉన్నందున పరిష్కారం చూపాలని నేడు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలసి లోయర్ మానేరు డ్యామ్ ను సందర్శించిన మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్. ఈ సందర్భంగా డ్యామ్ కు చేరుకున్న ఎమ్మెల్యే మొదటగా డ్యామ్ లోని నీటిమట్టాన్ని పరిశీలించి,అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విలేకరుల సమావేశంలో గంగుల కమలాకర్ మాట్లాడుతూ.సోమవారం బిఆర్ఎస్ పార్టీ పక్షాన కరీంనగర్ నగరానికి త్రాగునీటిని సరఫరా చేసే ఎల్ ఎం డి ని సందర్శించడం జరిగిందని, ఈ ఎల్ ఎం డి ద్వారా కరీంనగర్ నగరానికి త్రాగునీటి సరఫరాతో పాటు, దిగువ ప్రాంతమైన సూర్యాపేట వరకు త్రాగునీరు సాగునీరు అందిస్తుందన్నారు. అంతేకాకుండా కరీంనగర్ చుట్టుపక్కల గల 12 లక్షల మందికి మిషన్ భగీరథ ద్వారా మంచినీటినందిస్తుందని తెలిపారు. అయితే గత సమైక్య పాలనలో 2012 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం రాకముందు. నీటి సమస్యలపై యుద్ధాలు జరిగేవని, అందులో భాగంగా ఎల్ ఎం డి నుండి దిగువ ప్రాంతానికి నీరు విడుదల చేయడాన్ని తానే స్వయంగా అడ్డుకొని ఇసుక బస్తాలు వేసిన సంఘటనను గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితి మళ్లీ రాకుండా చూసుకోవాలని ప్రభుత్వానికి హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల పాలన కాలంలో ఏనాడు నీటి కోసం ఏ నాయకులు కూడ నిరసన వ్యక్తం చేసిన దాఖలాలు లేవన్నారు. 10 సంవత్సరాల పాటు ఎల్ ఎం డి. నిండుకుండగా ఉంచేందుకు కెసిఆర్ ప్రభుత్వం జీవో నెంబర్ 885 ను అక్టోబర్ 30 వ తారీఖు 2017వ సంవత్సరంలో విడుదల చేసిందని తెలిపారు.ఈ జీవో ద్వారా ఎల్ఎండిలో ఎప్పుడు 13 టీఎంసీల నీరు నిలువ ఉండేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిరోజు నీటి సరఫరా చేసామని, అదేవిధంగా 24 గంటల నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. కానీ ప్రస్తుతం లోయర్ మానేరు డ్యామ్ లో సుమారు 5.7 టీఎంసీల నీరు నిల్వ ఉందని గత పది సంవత్సరాల కాలంలో ఏనాడు ఈనెల 31 వ తారీకున ఇంత తక్కువగా నీటిమట్టాన్ని చూడలేదన్నారు. ఎల్ ఎం డి లో ఉన్న నీటిని కిందికి తరలించడం తప్ప ఎగువ ప్రాంతంలో గల మిడ్ మానేరు, ఎల్లంపల్లి, ఎస్ ఆర్ ఎస్ పి నుండి ఎల్ ఎం డి కినీటిని తీసుకురావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 5.7 టిఎంసి నీళ్లలో 2.5 నీళ్లు డెడ్ స్టోరేజ్ గా ఉంటుందని... మిగతా 3.2 టీఎంసీ నీళ్లు మాత్రమే ఉంటాయని ఈ నీటి ద్వారా ఏప్రిల్ మే జూన్ మాసాలలో కరీంనగర్ ప్రజలకు త్రా గునీటిని అందించడం సాధ్యం కాదన్నారు. సూర్యాపేటకు ఈరోజు వరకే నీళ్లు పంపేది ఉండే కానీ అక్కడున్న పంట పొలాలకు చివరి తడి అందించడం కొరకు మూడు రోజులపాటు నీళ్లను వదులుతున్నారని, అయితే దిగువ ప్రాంతానికి నీటిని పంపించడంలో మేము వ్యతిరేకించడం లేదు కానీ, ఎగువ ప్రాంతం నుండి నీటిని తీసుకువచ్చి ఎల్ ఎం డి నింపి దిగువ ప్రాంతానికి నీటిని పంపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గతంలోనే 3.3 టీఎంసీ నీరు ఉంటుందని ఇరిగేషన్ ఎస్. ఈ. కమిషనర్ కు లేఖ రాసారని కానీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ త్రాగునీరుపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తాను సాగునీటి పై త్రాగునీటిపై అసెంబ్లీలో మాట్లాడినట్టు తెలిపారు. గత నెల రోజులుగా ప్రతిరోజు నీటిని సరఫరా చేయడం లేదని, రోజు విడిచి రోజు నీటి సరఫరా చేస్తున్నారన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రాంతంలో సాగునీటిని వదలక పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం త్రాగునీరు అయిన అందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు, వాల రమణారావు, మేచినేని అశోక్ రావు, బోనాల శ్రీకాంత్, ఐలేందర్ యాదవ్, కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, దుర్శేడు మాజీ ఉపసర్పంచ్ సుంకిసాల సంపత్ రావు, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, సుడా మాజీ డైరెక్టర్ నేతి రవివర్మ, నాయకులు నారదాసు వసంతరావు, వొద్నాల రాజు, గడ్డం ప్రశాంత్ రెడ్డి, చల్లోజు శ్రీనివాస్, పలువురు బి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో బ్రాహ్మణులకు ఘన సన్మానం



**జమ్మికుంట, మార్చి 31 (ప్రజాజ్యోతి):** ఉగాది పండుగను పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వేద పండితులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు స్వామి శెట్టి అఖిలాండం నూక సంధ్యారాణి, కోశాధికారి దోమ కుంట్ల జ్యోతి, మాట్లాడుతూ, వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాలతో ఉగాది పండుగను పురస్కరించుకొని వేద బ్రాహ్మణులను సన్మానించడం జరిగిందని అనంతరం ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆలయంలోని భక్తులకు వారి వారి రాశుల ఫలితాలను ఆదాయ వ్యవహాలను బ్రాహ్మణులు వివరించారు. ఈ సంవత్సరం అన్ని రాశుల వారికి మిశ్రమ ఫలితాలు ఉంటాయని కష్టపడి పనిచేసి మంచి ఫలితాలను పొందవచ్చని సనాతన ధర్మాన్ని కాపాడితే ఆ భగవంతుడు మనల్ని కాపాడతారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం వనిత క్లబ్ సభ్యులు నిరుపేద కుటుంబాల చెందిన వారికి నూతన వస్త్రాలను అందించారు. కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ పూర్వ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పలువురు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులు

# అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలి

**ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి 31:** ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలో సోమవారం రోజున ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొదిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు మరియు ముస్లిం మత పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కార్యకర్తల

# ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

**స్థానిక ఎన్నికలకు మండల నాయకులు సంసిద్ధంగా ఉండాలి..**

**మాజీ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి**



**ముత్తారం మార్చి ,31 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి హరీష్ రావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో మండల నాయకులు బలోపేతం కావాలని అన్నారు. పార్టీ సంస్థగత పటిష్టత గురించి కార్యకర్తలకు నాయకులకు దిశ నిర్దేశాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మారం శ్రీనివాస్, సీనియర్ నాయకులు బిరుదు గట్టయ్య, పేయ్యాల కుమార్,దాసరి ప్రశాంత్ గౌడ్,దాసరి సృజన్ గౌడ్, ఒగులవేన కుమార్ గౌడ్, మొగిలి నరేష్ ,దాసరి శివ గౌడ్, సమ్మెటి దినేష్ గౌడ్, ఓగులవెని రాజేష్ గౌడ్,నరెడ్ల శివ, గోపాల్ రావు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఏఎస్ఐ వీరయ్యను సన్మానించిన సిసిఎస్ పోలీసులు



**కరీంనగర్ క్రైం,మార్చి 31,ప్రజాజ్యోతి,**
కరీంనగర్ కమీషనర్ లోని సిసిఎస్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్ఐ వీరయ్యను సిసిఎస్ ఏసిపి కాశయ్య,తోటి ఉద్యోగులు సోమవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా సిసిఎస్ ఏసిపి కాశయ్య మాట్లాడుతూ పదవి విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబంతో సమయం గడపాలన్నారు.సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయమని అన్నారు,పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి వారి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుంద న్నారు,ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్సైలు శేఖర్,నాగరాజు ,ఇతర అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**కోనరావుపేట,మార్చి31 (ప్రజాజ్యోతి):** మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు,చాంద్ నగర్ బావుసా యిపేట, పలు గ్రామాల్లో ఈద్గా, మసీదుల్లో ముస్లిం లు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈద్ ముబారక్ అంటూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా:సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్,మార్చి 31, (ప్రజాజ్యోతి)**
జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 29 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్,గోలి శ్రీనివాస్,క్యాదాసు నాగయ్య,బాలే శంకర్, తాజా మాజీ కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిజిగిరి షరీఫ్‌లో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

**- భారీ ఏర్పాట్లు చేసిన ఈద్గా కమిటీ - ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు**

**జమ్మికుంట, మార్చి 31 (ప్రజాజ్యోతి ):**
ఆత్మపరిశుద్ధి, పాపప్రక్షాళనం, దానధర్మాచరణము, విశ్వ మానవతా ప్రబోధము, స్నేహ సౌభాతృత్వం, శాంతి సామరస్యాలకు ప్రతీకగా జమ్మికుంట మరియు బిజిగీర్ షరీఫ్ గ్రామంలో దాదాపు వేలాది పైగా ముస్లింలు సోమ వారం నాడు ఆనందోత్సాహల మధ్య ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ నెలసరి రోజాలను కఠిన నియామాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించిన ముస్లింలు ఆదివారం నాటి రాత్రి షవ్వాల్ నెల చంద్ర దర్శనంతో రోజాలను (ఉపవాసాలను) విరమించి రంజాన్ పండుగను సాంప్రదాయ బద్దంగా జరుపుకున్నారు? పండుగా రోజున తయారుచేసిన తీపి వంటకం అయిన షిర్ ఖుర్మాను స్వీకరించిన అనంతరం నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా మైదానంలో ఈద్-ఉల్-ఫితర్ పండుగ ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్ధనలు నిర్వహించారు? స్థానిక ఈద్గాల వద్ద మత గురువులు మౌలానా మొహమ్మద్ నౌమాన్ హష్మీ గారు చదివి వినిపించిన ఖురాన్ లోని సూక్తులను అల్లాహ్ ఆదేశాలను ముస్లిం సోదరులు ఆలకించారు? దాన గుణానికి నిదర్శనంగా పేదలకు ఫిత్ర వస్త్ర దానం తో పాటు షీర్ ఖుర్మా ను పంచారు? ఇతర మతాలకు చెందిన తమ మిత్రులకు, ఇరుగుపొరుగు వారితో పరస్పరం అలింగనం చేసుకొని పండుగ శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ పండుగ సందర్భంగా పెద్దలు



పిల్లలకు ఈది (నగదు రూపంలో బహుమానం) ఇవ్వడం సాంప్రదాయం? ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ తెలుపుతూ సందడిగా కనిపించారు? ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి గారు, సయ్యద్ సమీర్ గారు, ఈద్గా %ఠ%దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్‌బీ దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు అహమ్మద్, లతీఫ్ హుస్సేన్? జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలి

**- ఇల్లందకుంట మండల గ్రామ శాఖ అధ్యక్షుల నియామకం**

**- పెద్ది కుమార్ ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు**

**జమ్మికుంట, మార్చి31 (ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఇల్లందకుంట మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కవంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండలం లో 11 గ్రామాలకు అధ్యక్షులని ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాలు అందజేసినట్లు పెద్ది కుమార్ తెలిపారు.. అందులో భాగంగా గ్రామ శాఖల అధ్యక్షులుగా వంతడుపుల - మ్యాడదా తిరుపతి రెడ్డి, రాచపల్లి- మూడెత్తుల మల్లేష్, టేకుర్తి- తోడేటి కిషన్, చిన్నకోమటి పల్లి - మూడెడ్ల రమేష్, సిరిసేడు - భోగం సాయి కుమార్, పాతర్లపెల్లి - బైరెడ్డి కొండాల్ రెడ్డి, మల్యాల - గురుకుంట్ల స్వామి, లక్ష్మాజిపల్లి - బండి మల్లయ్య, కనగర్తి - మిట్ట మోహన్ రావు, శ్రీరాములపల్లి - మేకల సురేష్, ఇల్లందకుంట - మీస రాజయ్య లకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు.. ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ, ప్రజలకు అభివృద్ధి పథకాలను, పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో వివరించి ప్రజలకు పార్టీ పక్షాన



మరింత చేరువ అయ్యేందుకు గ్రామ కమిటీలను నియమించడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పెద్ది శివ కుమార్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు మారపల్లి ప్రశాంత్,ఎక్కటి సంజీవరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గైకోటి రాజు, గూడెపు ఓదేలు, మానసాని రవి, కోడం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**జగిత్యాల టౌన్, మార్చి31,ప్రజాజ్యోతి**
రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఉద్యోగ ఉపాధ్యాయుల మెడికల్ జిపిఎఫ్ సరెండర్ మరియు విశ్రాంత ఉద్యోగుల బెనిఫిట్స్ దాదాపు 8 వేల కోట్లు ప్రభుత్వం బకాయి పడి ఉన్నదని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి తెలిపారు శ్రీమతి కేశిపెద్ది శ్రీదేవి ప్రధానోపాధ్యాయులు ఎం పీ పీ ఎస్ అల్లమయ్య గుట్ట పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదని మొన్న జరిగిన రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయుల కార్యాచరణ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు నెలకు 800 కోట్లు బకాయిలు చెల్లిస్తామని చెప్పారు కానీ అది అమలు కావడం లేదు పెండింగ్ బకాయిలు చెల్లించని పక్షంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని వారన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేశిపెద్ది శ్రీదేవి సుదీర్ఘకాలం ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పని చేయాలని వారన్నారు అనంతరం కేశవరెడ్డి శ్రీదేవి గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నరేష్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ నోడల్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శైలజ పి ఆర్ టి యు నాయకులు సురేఖ అబ్దుల్ వాజిద్ నవీన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# గంగపుత్రుల ఆధ్వర్యంలో ఘనంగా మత్స్య జయంతి వేడుకలు



**జగిత్యాల టౌన్,మార్చి 31,(ప్రజాజ్యోతి)** జగిత్యాల పట్టణంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మత్స్య జయంతి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ధర్మరక్షణ కోసం శ్రీమహావిష్ణువు దశావతారములు ఎత్తాడు.వీటిలో మొట్టమొదటి అవతారం ఈ మత్స్యావతారం. కొందరు మత్స్యావతారాన్ని జలావిర్భావానికి సూచికగా చెబుతారు. బ్రహ్మకు ఒక పగలు అంటే %-% వెయ్యి మహాయుగాలు గడిస్తే ఆయన సృష్టిని ఆపి నిద్రపోతాడు. ఆసమయంలో ఈ సృష్టి అంతా ప్రళయం వచ్చి సర్వనాశనం అవుతుంది అని అంటారు. దీనినే నైమిత్తిక ప్రళయంగా చెబుతారు. ఈ ప్రళయ స్థితిలో వేయి మహాయుగాలు గడిచాక బ్రహ్మ మళ్ళీ యథాపూర్వంగా సృష్టిని ఆరంభిస్తాడు. దీనిని 'కల్పం' అని అంటారు.

**మత్స్యావతారం అసలు కథ**

వరాహకల్పంలో ద్రవిడ దేశంలో సత్యవ్రతుడు అనే రాజు ఉండేవాడు. అతడు ధర్మాత్ముడు , విష్ణు భక్తుడు. ఒకరోజు అతను కృతమాలా నదికి వెళ్ళి స్నానం చేసి , సూర్యునికి అర్ఘ్యం ఇస్తూండగా దోసిటలో చేపపిల్ల పడినది. రాజు దానిని నీటిలోనికి జారవిడిచాడు. మళ్ళీ నీటిని దోసిలి లోకి తీసుకున్నప్పుడు చేతిలోనికి చేప వచ్చి ఈ విధంగా పలికింది "రాజా ! నేను ఇక్కడే ఉంటే పెద్ద చేపలు తినేస్తాయి , దయచేసి నన్ను రక్షించు" అని ప్రార్థించినది. వెంటనే రాజు ఆ చేపపిల్లని ఒక పాత్రలో వేసాడు. మరుసటి రోజుకి ఆ చేపపిల్ల పాత్రపట్టనంత పెద్దది అయ్యింది. అప్పుడు రాజు దానిని చెరువులో వదిలిపెట్టాడు. ఆ మరుసటిరోజుకి ఆ చేపపిల్లకి చెరువు కూడా సరిపోలేదు. అ రాజు ఆ చేపపిల్లని సముద్రంలో విడిచిపెట్టాడు. ఆ మత్స్యం (చేప) శతయోజన ప్రమాణానికి విస్తరించింది. అంతట ఆ మత్స్యం "తాను శ్రీమన్నారాయణుడుని అని , ఏడు రోజులలో ప్రళయం రానున్నదని , సర్వజీవరాశులు నశించిపోతాయి అని , ఈ లోకమంతా మహాసాగరమవుతుంది అని , నీవంటి సత్యవ్రతుడు నశింపరాదని" పలికింది. ఒకపెద్ద నౌకను నిర్మించి,అందులో పునఃసృష్టికి అవసరమగు ఔషధములు , బీజాలు వేసుకొని సిద్ధంగా ఉండమని , సప్తఋషులు కూడా ఈ నౌకలోనికి వస్తారని చెప్పింది.మీనరూపంలో ఉన్న నారాయణుడు తన కొమ్ముకు మహాసర్ప రూపమైన తాడుతో నావను కట్టి , ప్రళయాంతం వరకు రక్షిస్తాడు. సాంఖ్యాయోగ క్రియాసహితమైన పురాణసంహితను రాజుకు ఉపదేశిస్తాడు.

సత్యవ్రతుడు వివస్వతుడైన సూర్యునికి శ్రద్ధదేవునిగా జన్మించి , వైవస్వత మనువు గా ప్రశిద్ధికెక్కాడు. బ్రహ్మ మేల్కొని సృష్టి చేయాలని సంకల్పించగా వేదాలు అపహరణకు గురి అయ్యాయి. బ్రహ్మదేవుడు నిద్రావస్థలో ఉన్నప్పుడు అతని నోటినుండి వేదాలు జారి క్రింద పడగా , "సోమకాసురుడు" అనే రాక్షసుడు నాలుగు వేదాలని అపహరించి , సముద్రగర్భంలోకి వెళ్ళిపోయాడు. బ్రహ్మ శ్రీమన్నారాయణుని ప్రార్థించగా , అతను మత్స్య రూపంలో జలనిధిని అన్వేషించి సోమకాసురునితో పోరాడి , అతని కడుపుని చీల్చి వేదాలను %-% దక్షిణావృత శంఖాన్ని తీసుకొని , బ్రహ్మవద్దకు వచ్చాడు. శంఖాన్ని తానూ తీసుకొని , శిధిలమైన వేదభాగాలని బ్రహ్మను పూరించమని ఆజ్ఞాపించాడు. ఇది రెండో మత్స్యావతారం.

**మత్స్య జయంతి విధి విధానాలు ఈ విధంగా పాటించారు.**

ఈ రోజు విష్ణుమూర్తికి అంకితం చేయబడిన రోజు , కావున ఆలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించడం , ఉపవాస దీక్ష గావించడం వంటి వాటి ద్వారా ఆ దేవుని కృపకు పాత్రులవగలరని పురాణాల సారాంశం. ఒకవేళ ఈ ప్రత్యేకమైన రోజు ఉపవాస దీక్షను మరియు పూజలను వేకువ జామునే ఆరంభించగలిగితే , అదృష్టం వరించి మోక్ష మార్గానికి దారి సుగమం అవుతుందని చెప్పబడింది. మోక్షం , హిందూమతం యొక్క అంతిమ లక్ష్యం. అయినప్పటికీ , ఈ ప్రత్యేకమైన ఉపవాస దీక్షలో , పూర్తిగా ఆకలితో ఉండాల్సిన అవసరం కూడా లేదు. పాలు పండ్లు స్వీకరించవచ్చు అని సూచించబడినది.

**మరో జన్మంటూ ఉంటే గంగపుత్ర బిడ్డగా**

**గుమ్ముల అంజయ్య**

**మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు,జగిత్యాల**



ధర్మరక్షణ కోసం శ్రీ మహా విష్ణువు దశావతారములు ఎత్తాడు వీటిలో మొట్ట మొదటిది మత్స్య అవతారం కొందరు మత్స్య అవతారాన్ని జల ఆవిర్భావానికి సూచికగా చెబుతుంటారు. గంగమ్మ తల్లి పుత్రులుగా జన్మించాం మళ్ళీ మరుజన్మంటూ ఉంటే గంగపుత్రుల బిడ్డగా జన్మించాలని మరొకసారి అందరి తరపున నేను గంగమ్మ తల్లిని వేడుకుంటున్నాను.

# సర్వ మతాలున్న బారతీయులంతా ఒకే కుటుంబం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**కొడకండ్ల / జనగామ, మార్చి 31 ( ప్రజా జ్యోతి) :** సర్వమతాలున్నా భారత దేశ ప్రజలంతా ఒకే కుటుంబమని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా కొడకండ్ల మండల కేంద్రంలో ముస్లింలు ఉపవాస దీక్షను విరమించే ఈద్గా స్థలాన్ని ఆమె మండలపార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, పార్టీ ఇంచార్జి ప్రసాద్ రెడ్డి లతో కలిసి సందర్శించారు. ముస్లింల పవిత్ర ఉపవాస విరమణ 41రోజుల కార్యాచరణ గురించి ముస్లిం సోదరులు మాజీ మండల పరిషత్ కోఆప్షన్ నసిర్, ప్రవాస బారతీయులు ఖాజా భాద్రోద్దీన్, స్థానిక ముస్లిమ్ సోదరులు హామీద్, మహాముద్ ఎమ్మెల్యే కు వివరించి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞపన పత్రం అందజేశారు. అనంతరం ముస్లిం సోదరులనుద్దేశించి పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హైదరాబాద్ జంట నగరాలకు తాగు నీరు అందించేందుకు హిమాయత్ సాగర్ ను ప్రారంభించిన మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ బ్రాహ్మనోత్తములచే పూజలు నిర్వహించి హిమాయత్ సాగర్ చెరువును ప్రారంభించారని తెలిపారు. తాను ముస్లిం అయినప్పటికీ ముస్లిం సాంప్రదాయాలకు ప్రకారం కాకుండా



సమాజమంతా ఒకటేనని దేశప్రజకు తెలిసే విధంగా బ్రాహ్మణోత్తములచే పూజలు నిర్వహించారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. పూజా కార్యక్రమాల ద్రవ్యాలను పూజ అనంతరం చెరువులో పోసినప్పుడు చెరువులో రకరకాల చేపలు ఈ ధాన్యాన్ని తినడానికి వచ్చినప్పుడు ఆ చెరువులో అన్ని రకాల చేపలున్నాయని ఆ చేపలకు పేర్లు వేరైనా వాటిని చేపలు అంటామని అదే విధంగా దేశంలో అన్ని రకాల కులాలు మతాలున్నాయని చివరికి మనల్ని భారతీయులంటారని ఆనాడే మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ గొప్ప సందేశాన్ని ఇచ్చారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు.

# తెలంగాణ సర్వోదయ మండలి జిల్లా అధ్యక్షులుగా తడక శ్రీధర్ గౌడ్




**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 31:** తెలంగాణ సర్వోదయ మండలి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా గణపురం మండల కేంద్రానికి చెందిన తడక శ్రీధర్ శనివారం ఎన్నికయ్యారు. రెండవ జిల్లా మహాసభల సందర్భంగా ఎన్నిక నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా ఉడుత రవీందర్ అధికార ప్రతినిధి సమ్మిరెడ్డి, కోశాధికారిగా ఎండి అన్వర్ పాష ఉపాధ్యక్షుడిగా కొయ్యల గౌతమ్ గౌడ్ కార్యదర్శిగా పోషాల రాజు, యువజన అధ్యక్షునిగా పరకాల రవి వర్మ సన్నీ ఉపాధ్యక్షులుగా పత్యం శివకుమార్ ఎన్నికయ్యారు.

# ఈద్గా సందర్శన

## పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ,



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ,మార్చి 31 బీ(ప్రజా జ్యోతి ):** జిల్లా కేంద్రంలోని ఈద్గా ను సోమవారం పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈద్గా వద్ద పోలీస్ బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అన్నారు .ముస్లిం సోదరులు రంజాన్ ప్రార్ధనలు ప్రశాంతంగా జరుపుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలను సంబంధిత శాఖ అధికారులకు సూచనలు చేశారు .అదేవిధంగా ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రశాంత వాతావరణంలో రంజాన్ వేడుకలు జరిగేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి దేవేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు సతీష్ ,సీతా రెడ్డి ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు ఇన్ఫర్మేషన్ కౌన్సిల్ గా ఈ వి శ్రీనివాసరావు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి బీమార్చి 31 ,(ప్రజాజ్యోతి ):** ప్రపంచ తెలుగు ఇన్ఫర్మేషన్ కౌన్సిల్ గా, డబ్ల్యుటిఐటిసి కార్యదర్శి , సలహాదారుడిగా సామాజికవేత్త ఈ వి శ్రీనివాసరావు డబ్ల్యు టి ఐ టి సి సంస్థ వ్యవస్థాపకుడు సందీప్ మక్తా లా సోమవారం నియమించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త ఈ వి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో డబ్ల్యు టీ ఐ టి సి ప్రపంచ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ గా, సలహాదారుడిగా నియమించినందుకు బాధ్యతతో కృషిచేస్తూ ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తానని ,నిరుద్యోగ యువతకు ఉపాధి లక్ష్యంగా కృషి చేస్తా అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ల నాయకత్వంలో తెలుగు ప్రజల ఐటీ రంగ పురోభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని, అదేవిధంగా నాపై పెట్టిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంస్థ ప్రతినిధులు ఈ వి శ్రీనివాసరావును సన్మానించారు.

